AP POSTAL H/RMY/101/2018-20


కోస్తా ఎన్‌కౌంటర్

తెలుగు దినపత్రిక

సంపుటి : 3 సంచిక : 230 | గురువారం, జనవరి 31, 2019 | Contact : 8919754345 | costaencounter@gmail.com | Costaencounterofficial | పేజీలు : 4 | వెల : 3/-

Published from Rajamahendravaram, Circulated in East, West Godavari, Vijayawada, Guntur, Visakhapatnam & Srikakulam

స్పెషల్ ఫైట్



2019

ఎన్నికల సమరంలో విజయం.. ప్రధాన పార్టీలకు అత్యవసరం. అయితే ఈ విజయానికి సంజీవని మాత్రం.. ప్రత్యేక హోదా. కేంద్రంలో బిజెపి ప్రత్యేక హోదాకు ఘోరీ కట్టినా.. ఇంకా ఏపీలో టిడిపి, వైసిపి, జనసేనలు ప్రత్యేక హోదా సాధనే తమ లక్ష్యమంటూ ఉద్యమ పంథాలో సాగుతున్నాయి. కేంద్రంలో అధికారంలోకి వస్తే ఏపీకి ప్రత్యేక హోదా ఇస్తామంటూ కాంగ్రెస్ హామీ ఇస్తోంది. మొత్తానికి అన్ని పార్టీలదీ.. ప్రత్యేక హోదా దారే.





కోస్తాఎన్‌కౌంటర్ ప్రత్యేక ప్రతినిధి, రాజమహేంద్రవరం : ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేక హోదా సెగలు ప్రధాన పార్టీలకు ఓట్లురాల్చే అస్త్రం. వరుసగా జరుగుతున్న అఖిలపక్ష సమావేశాలు... ఇవన్నీ ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో మరోసారి ప్రత్యేకహోదాకు సంబంధించి చర్చను లేవనెత్తాయి. భారతదేశంలోని అత్యంత అప్రజాస్వామ్యంగా.. రాజ్యాంగ విరుద్ధంగా ముక్కలు చేసిన గాయానికి మందు పూసే రీతిలో ఎపికి ప్రత్యేక హోదా ప్రకటించారు. 2104లో కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో తెలుగుదేశం ప్రత్యేకహోదాపై పోటా పోటీగా హామీలిచ్చాయి. చట్టంలో పెట్టకుండా ఎపిని అడ్డదిడ్డంగా విభజించిన కాంగ్రెస్ పార్టీ సైతం తాజాగా ప్రత్యేక హోదా పల్లవి పాడుకుంటూ ఓట్లకోసం గేలంవేస్తోంది. ప్రత్యేక హోదా ముగిసిన అధ్యాయమంటూ కుండబద్దలుకొట్టిన కమలనాధులు మాత్రం అభివృద్ధి మంత్రాన్ని పటిస్తూ ఎపి ప్రజలను హోదా మరిపోయేలా చేసేందుకు విశ్వప్రయత్నం చేస్తున్నారు. మరోవైపు తెలుగుదేశంపార్టీ ప్రత్యేకహోదాను తన ఖాతాలో వేసుకోవడానికా అన్నట్లుగా ముఖ్యమంత్రి దీక్షలు, ధర్నాల పేరుతో ఘీంకరిస్తున్నారు. ఇటీవల మాజీ ఎంపి ఉండవల్లి అరున్‌కుమార్ విజయవాడలో నిర్వహించిన ప్రత్యేకహోదా ఆంధ్రప్రదేశ్ భవిష్యత్‌కై ఉమ్మడి కార్యాచరణ సమావేశం ఎంతవరకూ సత్ఫలితాలను ఇస్తుందో తెలియదుగానీ రాజకీయంగా మాత్రం చర్చకు తెరలేపింది. ప్రధానపార్టీలను ఈ సమావేసానికి ఆహ్వానించిన ఉండవల్లి... విభన హామీలు ప్రత్యేకహోదా విషయంలో ఎపికి అన్యాయం చేసిందని తీవ్రస్థాయిలో విమర్శలు ఎదుర్కొంటున్న బిజెపిని సైతం ఆహ్వానించడం అందరినీ ఆలోచింపజేస్తోంది. తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబు

- మిగతా 2లో..

ఎపిలో వేడెక్కుతున్న హోదా ఉద్యమం

ప్రధాన పార్టీలన్నింటికీ హోదాయే ప్రధాన అస్త్రం

అఖిలపక్ష సమావేశాలు, ఉమ్మడి కార్యాచరణలు, బంద్‌లు


ఎవరిగోల వారిదే



ఫిబ్రవరి 5న ఏపీ ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్

కోస్తాఎన్‌కౌంటర్, అమరారావతి : ఫిబ్రవరి 8వతేదీ వరకు ఏపీ శాసనసభ బడ్జెట్ సమావేశాలు నిర్వహించాలని సభాపతి కోడెల శివప్రసాద రావు అధ్యక్షతన జరిగిన శాసనసభా సలహా కమిటీ (బీఏసీ) నిర్ణయించిందని సమాచార శాఖ మంత్రి కాల్వ శ్రీనివాసులు తెలిపారు. బీఏసీ సమావేశం వివరాలను మీడియాకు ఆయన వెల్లడించారు. 5న శాసనసభలో ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి యనమల రామక ృష్ణుడు ప్రవేశపెట్టనున్నారు. మొత్తం ఏడు రోజులపాటు సభ జరగనుంది. 8వతేదీన ద్రవ్య వినిమయ బిల్లుకు ఆమోదం తెలిపిన అనంతరం శాసనసభను నిరవధికంగా వాయిదా వేయనున్నారు. ఫిబ్రవరి 2, 3, 4 తేదీల్లో అసెంబ్లీ సమావేశాలకు సెలవుగా నిర్ణయించారు. ఫిబ్రవరి ఒకటో తేదీన విభజన సమస్యలపై సభలో చర్చించి అదే రోజు బ్లాక్ డేగా ప్రకటించనున్నారు. ఫిబ్రవరి ఆరో తేదీన గవర్నర్ ప్రసంగం ధన్యవాదాల తీర్మానంపై చర్చ జరగనుంది.

ఏపీలో వాహనాలకు ఒకే సిరీస్



కోస్తాఎన్‌కౌంటర్, అమరావతి : 'ఒక రాష్ట్రం – ఒక సిరీస్' పేరిట ఏపీ రవాణా శాఖ వినూత్న విధానాన్ని ప్రారంభించింది. నేటి నుంచి రిజిస్ట్రేషన్ చేసే కొత్త వాహనాలకు ఎపి 39 సిరీస్‌తో వాహనాల నెంబర్లు కేటాయించనున్నారు. అన్ని ఆర్టీఏ కార్యాలయాల్లో ఇవాల్టి నుంచి ఈ నూతన విధానం అమల్లోకి రానుం ది. విజయవాడలో ఈ నూతన విధానాన్ని రవాణా శాఖ మంత్రి అచ్చెన్నాయుడు లాంఛనంగా ప్రారంభించారు. రవాణా శాఖ కమిషనర్ బాలసుబ్రమణ్యం, అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇప్పటి వరకూ వాహనాలకు జిల్లాకో కోడ్ చొప్పున కేటాయించేవారు. ఇకపై ప్రతి జిల్లాలో ప్రతి కొత్త వాహనానికి ఎపి 39 సిరీస్‌తో నెంబర్లు కేటాయించ నున్నారు. ఆర్టీసీ వాహనాలకు AP 39Z, పోలీస్ వాహనాలకు AP 39P, రవాణా వాహనాలకు AP 39T, సహా U,V, W, X, Y సిరీస్ కేటాయించారు. ప్రపంచంలో ఎక్కడా లేని రీతిలో 'ఒకే రాష్ట్రం – ఒకే సిరీస్' విధానానికి శ్రీకారం చుట్టామని మంత్రి అచ్చె న్నాయుడు అన్నారు. గతంలో రవాణా శాఖ అంటే ప్రజల్లో అవినీతి శాఖ అనే అభిప్రాయం ఉండేదని, సాంకేతికతతో అవినీతిని పూర్తి స్థాయిలో నివారించామన్నారు. మిగిలిన అన్ని విభాగాల్లో కెల్లా ఉత్తమ విభాగంగా నిలిపామన్నారు. రవాణా శాఖ సేవలన్నీ

- మిగతా 2లో..

'స్మార్ట్ విలేజ్' లక్ష్యంగా ఎంపిడివోలు పనిచేయాలి

కలెక్టర్ కార్తికేయ మిశ్రా



కోస్తాఎన్‌కౌంటర్, కాకినాడ : గ్రామాలు, వార్డులు అభివృద్ధి జరగాలనే తపనతో ఎంపిడిఓలు పని చేయాలని, గ్రామాలు దత్తత తీసుకున్న స్మార్ట్ పార్టన్స్‌కు సహాయ, సహకారాలు అందించాలని జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా సూచించారు. బుధవారం జిల్లా పరిషత్ సమావేశపు హాలులో స్మార్ట్ ఆంధ్రప్రదేశ్ ఫౌండేషన్ ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి స్మార్ట్ విలేజ్ కార్యక్రమంలో జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా జ్యోతి ప్రజ్వలన గావించి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలక్టర్ కార్తికేయ మిశ్రా మాట్లాడుతూ స్మార్ట్ ఆంధ్రప్రదేశ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్మార్ట్ వార్డులు, స్మార్ట్ గ్రామాలను ప్రభుత్వం 2015లో ప్రారంభించిందని, ఎంపికైన గ్రామాలన్నీ చాలా వరకు అభివృద్ధి చెందాయన్నారు. స్మార్ట్ వార్డులు, విలేజ్‌లు వాటి అవసరాల మేరకు అభివృద్ధి చేయడానికి చర్యలు చేపట్టాలని అధికారులు,

- మిగతా 2లో..



గిరిజనుల్లో పౌష్టికాహార లోప నియంత్రణకు రూ. 120 కోట్లతో 'ఫుడ్ బాస్కెట్'

- రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ పుష్పరాజ్

కోస్తాఎన్‌కౌంటర్, పోలవరం : రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాలలో పౌష్టికాహారలోపాన్ని సరిదిద్దేందుకు 120 కోట్ల రూపాయలతో ఈ ఫుడ్ బాస్కెట్" పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ జే.ఆర్.పుష్పరాజ్ చెప్పారు. పోలవరం గిరిజన ప్రాంతాలలో బుధవారం కమీషన్ సభ్యులతో కలసి విస్త ృతంగా పర్యటిం చారు. ఈ సందర్భంగా కొత్త దేవరగొండి అంగన్ వాడీ కేంద్రాన్ని, ప్రగడవరం పంచాయితీ గుంజవరంలో మండలపరిషత్ ప్రాధమికోన్నత పాఠశాలను కమీషన్ బ ృందం పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీ పుష్పరాజ్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాలలో పౌష్టికాహార లోపం కారణంగా మాతా, శిశు మరణాలు సంభవించకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. గిరిజన ప్రాంతాలలోబాలసంజీవని, బాలామ ృతం, గిరిగోరుముద్దలు కార్యక్రమం కింద పౌష్టికాహారం కార్యక్రమాలు సక్రమంగా అమలు జరగడం లేదని, గిరిజన ప్రాంతాలలో పౌష్టికాహార లోపాన్ని నివారించేందుకు గిరిజన ప్రాంతాలలోని ప్రతీ అంగన్ వాడీ కేంద్రంలోనూ 500 రూపాయలు

- మిగతా 2లో..

అమృత్ పథకం అవకతవకలపై కమిటీని వేయాలి

ప్రజా సమస్యలపై గళమెత్తిన వైఎస్సార్‌సిపి కౌన్సిలర్లు

రాజరాజేశ్వరి చెరువును పునరుద్ధరించాలి.. టిడిపి కౌన్సిలర్ ములుగుర్తి





కోస్తాఎన్‌కౌంటర్, భీమవరం : పట్టణంలో ఏర్పాటవుతున్న అమృత్ పథకం అవకతవకలపై కమిటీని వేయాలని మునిసిపల్ ప్రతిపక్ష నాయకుడు గాదిరాజు సత్యసుబ్రహ్మణ్యంరాజు (తాతరాజు) డిమాండ్ చేశారు. బుధవారం

- మిగతా 2లో..

లీకేజీల బెడద.. దారంతా బురద

- నాణ్యతలోపంతో లీకేజీల పర్వం
- అంతంత మాత్రంగా నీటి సరఫరా
- ఏళ్ళు గడుస్తున్నా తీరని నీటి కష్టాలు

కోస్తా ఎన్ కౌంటర్, జీలుగుమిల్లి : ప్రతీ నీటి బొట్టు విలువైనదే. ఎట్టి పరిస్థితిలోనూ నీటిని వ ృధా చేయకూడదని అధికారులు చెబుతున్నా.. జరిగేది జరుగుతూనే ఉంది. వేసవి రాక ముందే మంచి నీటి పైపులు లీకేజీతో తాగు నీటి కష్టాలు మొదలయ్యాయి. మండల కేంద్రం పంచాయితీకి చెందిన తాగు నీటి పైపు నిత్యం లీకేజీ అవుతుండడంతో రోజుల కొద్ది రోడ్ల వెంబడి నీరు వ ృధాగా పోతుంది. దీనితో ఇక్కడ ప్రజలకు పూర్తి స్థాయిలో తాగు నీరు అందడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా పంచాయితీ కార్యాలయానికి వెళ్లే ప్రధాన రహదారిలో అనేక సార్లు నీటి పైపు లీకేజీ కావడంతో తాగు నీరు రోడ్డుపైకి చేరి బురదతో రహదారి అధ్వానంగా తయారయ్యింది. నిత్యం అనేక వాహనాలు ఈ మార్గం గుండా ప్రయనిస్తున్నాయి. వాహనాలు ప్రయాణించే సమయంలో వాటి చక్రాల ఒత్తిడి తట్టుకోలేక పైపులు పగిలిపోతున్నాయని గ్రామస్థులు చెబుతున్నారు. గత కొన్నేళ్లుగా అనేక సార్లు ఈ పైపులు లీకేజీ అవుతూనే ఉన్నాయి. అధికారులు తాత్కాలిక మరమ్మత్తులు

- మిగతా 2లో..

నరకాన్ని చూస్తున్నాం..



బురదమయంగా మారిన రహదారితో ప్రతిరోజు నరకాన్ని చూస్తున్నాం. రహదారి పక్కన ఏర్పడిన చిన్న లీకేజీతో నీరు రహదారిపై పారి ఇబ్బంది కరంగా మారింది. రహదారి పక్కనే తమ కిరాణా దుకాణం ఉండడంతో వచ్చి పోయి వాహనాల ద్వారా మురికి నీరు చిమ్మడంతో ఇబ్బందులు పడుతున్నాం ఇప్పటికైనా అధికారులు పట్టించుకుని లీకేజీ అయిన పైపులు మార్చాలి.

చిట్లూరి చంద్రరావు, దుకాణ దారుడు





బురదగా ఉన్న రహదారి



పైపు లీకేజీ అవుతున్న దృశ్యం

రౌడీషీటర్లు నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు

సత్ప్రవర్తనతో మెలగాలి : డీఎస్పీ రవివర్మ



కోస్తా ఎన్ కౌంటర్, కాకినాడ రూరల్ : రౌడీషీటర్లు నేరాలు చేస్తే తాట తీస్తామని కాకినాడ డీఎస్పీ రవివర్మ హెచ్చరించారు. బుధవారం కాకినాడ డీఎస్పీ కార్యాలయంలో టూటౌన్, ఇంద్రపాలెం పరిధిలో ఉన్న రౌడీషీటర్లను సిఐలు డీఎస్పీ ఎదుట హాజరు పరిచారు. ఈ సందర్భంగా డీఎస్పీ సుమారు 40 మందికి రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఎటువంటి నేరాల్లో పాల్గొనకూడదని సూచించారు. నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డీఎస్పీ విలేకర్లతో మాట్లాడుతూ నేరాలను అదుపులో ఉంచడమే ప్రధాన ధ్యేయంగా రౌడీషీటర్లందరికీ కౌన్సిలింగ్ ఇస్తున్నామన్నారు. ఎవరైనా రౌడీషీటర్లు నేరాలు చేస్తే తన దృష్టికి

- మిగతా 2లో..

31న ఎల్‌ఎల్‌ఆర్ మేళా

కోస్తాఎన్‌కౌంటర్, అనపర్తి ప్రతినిధి : అనపర్తి మండలం కుతుకులూరు గ్రామంలో మెయిన్ రోడ్ లోగల ఎస్‌బిఐ బ్యాంకు పక్కన ఆవరణలో మండపేట ఆర్టీవో ఆఫీస్ ఆధ్వర్యంలో ఈనెల 31వ తేదీ గురువారం ఎల్ ఎల్ ఆర్ మేళా నిర్వహించనున్నారు. ఎల్ ఎల్ ఆర్ కొరకు ఆధార్ కార్డు ఒక ఫోటో వయసు ధ్రువీకరణ నిమిత్తం స్కూల్ సర్టిఫికెట్ చంద్రన్న బీమా బాండ్ ఎల్ఐసి బాండ్ ఏదేని సర్టిఫికెట్లు తీసుకొని వచ్చే మేళా లో పాల్గొనవచ్చు

శ్రీనివాసపురంలో అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావు విగ్రహాల ప్రతిష్ట





కోస్తా ఎన్ కౌంటర్, జంగారెడ్డిగూడెం రూరల్ : మండలంలోని శ్రీనివాసపురంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాబు జగజ్జీవన్ రావు విగ్రహాల ప్రతిష్ట ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అతిరథమహారథులు ఎంతోమంది ఈ కార్యక్రమంలో పాల్గొని విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని అంగరంగవైభోగంగా ప్రారంభించారు అనంతరం పందిరి కింద ఏర్పాటు చేసిన సభ ప్రాంగణంలో అంబేద్కర్ ఆశయాలను బాబు జగజ్జీవన్ రావు మనకు కల్పించిన రిజర్వేషన్లపై మన కొరకు వాళ్ళ చేసిన ఓటు ఆకులపై కుల మత భేదములు తేడా లేకుండా అందరికీ రిజర్వేషన్ కల్పించిన గొప్ప మహనీయుడు మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని మరి వెంకటేశ్వరరావు అన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డి కే డి సత్యనారాయణ మాట్లాడుతూ కులం గురించి మాట్లాడకండి గుణం గురించి మాట్లాడండి మనకంటూ కులాలు మతాలు ఏమీ లేవు ఇవన్నీ మనం ఏర్పాటు చేసుకున్నవి అని మనందరికీ కుల మత భేదం లేకుండా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అని రాజ్యాంగం రాశారని మన కుటుంబంలో ఒక తండ్రి ఇంటికి యజమాని అయితే మన దేశానికి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని అన్నారు మన అందరికీ ఓటు హక్కు కల్పించిన మహానుభావుడు ఈ రోజు ఈ స్థాయిలో మనం అందరూ ఉన్నామంటే ఆ మహానుభావుడు దైవ లేని డి కె డి అన్నారు అంతేకాదు అంబేద్కర్ విగ్రహాలను ఒక్క ఎస్ సి పేట లోనే కాదు శ్రీనివాసపురం నాలుగు జంక్షన్ల సెంటర్లో ఏర్పాటు చేస్తే బాగుంటుందని 15 అడుగుల విగ్రహానికి ఎంత ఖర్చయినా పెడతానని 2 వేల నోటు పై గాంధీ బొమ్మ ముద్రించుకున్న అంబేద్కర్ బొమ్మ ముద్రించినట్లయితే చాలా బాగుంటుందని అంతేకాకుండా జంక్షన్ లో ఏర్పాటు చేసే విగ్రహానికి సంబంధించిన మెటీరియల్ ఆకుమర్తి రామారావు నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు అనంతరం విద్యావేత్త ప్రియదర్శిని ప్రిన్సిపాల్ అలుగు ఆనంద శేఖర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన కొన్ని వేల పుస్తకాలు ఎంత చదివినా ఇంకా చదవాలనే ఆలోచన కలుగుతుందని ప్రతి ఒక్క విద్యార్థి రాజ్యాంగంలో రాసిన ఆ పుస్తకాలను చదువుతే మీరు కూడా ఒక స్థాయిలో ఉంటారని ఈరోజు ఓటు హక్కుని కల్పించిన ఆ మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కానీ ఈ రోజుల్లో ఆయన కల్పించిన ఓటు కు విలువ లేకుండా రాజకీయ నాయకులకు అమ్ముడుపోతున్న మంటే ఎంత దారుణమో అందరూ తెలుసుకోవాలని అదే ఓటు లేకపోతే ఏ రాజకీయ నాయకుడు మన దగ్గరికి వచ్చి మనలను పట్టించుకునే నాథుడు కూడా ఉండడు అని ఎవరు కూడా ఓటును అమ్ముడు పోకుండా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నడవాలని అన్నారు అలాగే ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా టిడిపి కార్యనిర్వాహణ కార్యదర్శి పగడం సౌభాగ్యవతి మాట్లాడుతూ ఈరోజు ఈ స్థాయిలో ఒక ఆడపడుచుగా ఈ స్టేజి మీద నేను మాట్లాడుతున్నాను అంటే ఆ మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన పుస్తకాలను చదివి నేను ఈ రోజు ఈ స్టేజి మీద మాట్లాడుతున్నానని మరువలేను మర్చిపోలేను ఆయన రాసిన పుస్తకాలను చదువుతుంటే మరెన్నో పుస్తకాలు చదవాలని ఆలోచన కలుగుతుందని ప్రతి స్టూడెంట్ ఉన్నత స్థాయి చదువులు చదువుకొని అంబేద్కర్ రాసిన పుస్తకాలను చదవవలసిందిగా విద్యార్థులను కోరారు తరువాత ఈ సభను ఉద్దేశించి పోల్నాటి బాబ్జీ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాబు జగజ్జీవన్ రావు ల విగ్రహాలను ఒక ఎస్ సి పేట లోనే కాకుండా ఓసి పేటలో కూడా విగ్రహాలు పెట్టాలని దానికి నా సహ సహకారాలు ఉంటాయని అవసరమైతే విగ్రహానికి సంబంధించిన స్థలాలు కూడా ఏర్పాటు చేస్తానని ఆయన అన్నారు ఆ మాటకు వెంటనే స్పందించిన పంత గాని వెంకన్న అలుగు ఆనంద శేఖర్ ఈ గ్రహానికి సంబంధించిన ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ దాత రామారావు అలాగే బాబు జగజ్జీవన్ రావు విగ్రహ దాత ఆకుమర్తి రామారావు బూరుగుపల్లి సూరిబాబు గొల్లమండల శ్రీనివాస్ బబ్బర రాజ్ పాల్ కడిమి రాజేష్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పరిమి రమేష్ ఎలి కే ప్రసాద్ ఆరు గోళ్ళు బజారు తగరం ప్రసాద్ కాటన్ డేవిడ్ పోలవరం ఎస్సీసెల్ అధ్యక్షుడు గ్రామ నాయకులు మండల నాయకులు జిల్లా నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రతిష్ట కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

సహకార పరపతి సంఘంలో గాంధీ వర్ధంతి

కోస్తాఎన్‌కౌంటర్, కడియం : కడియం సహకార పరపతి సంఘం నందు గాంధీ వర్ధంతిని సొసైటీ అధ్యక్షుడు రాష్ట్ర వైఎస్సార్సీపీ కార్యదర్శి గిరజాల వీర్రాజు బాబు పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీ కలలు కన్న స్వరాజ్యం సాధించి 72 సంవత్సరాలు అయినా మనకు లభించలేదని అన్నారు ఈ కార్యక్రమంలో ఉప్పులూరి హనుమంతరావు రాష్ట్ర రైతు కార్యదర్శి చిక్కాల ఉమామహేశ్వరరావు సహకార సంఘం సీఈవో అప్పారావుసాపిరెడ్డి కామేష్, పిల్లి సుబ్రహ్మణ్యం, కళ్యాణపు సూరిబాబు, కాకా సతీష్ రెహంతుల్లా, గుత్తుల రమేష్ నాగేశ్వరరావు దాసరి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.



మొదటిపేజీ తరువాయి

స్పెషల్ ఫైట్

కూడా అఖిల పక్షసమావేశ నిర్వహణకు తెరలేపడం ప్రత్యేకహోదాకు ఎపిలో పెరుగుతున్న క్రేజ్‌కు అద్దపడుతోంది. వాస్తవానికి 2014 నుంచి ప్రత్యేకహోదా విషయంలో ఒకే విధమైన వైఖరిని అవలంబిస్తోంది వైసిపి అధినేత జగన్ మాత్రమే. ప్రత్యేకహోదాతోనే ఆంధ్రప్రదేశ్‌కు న్యాయం జరుగుతుందంటూ రాష్ట్ర వ్యాప్తంగా వివిధరకాలైన చైతన్య సదస్సులు, ఆమరణ నిరాహారదీక్షలు జగన్ నిర్వహించారు. ఈవిషయం ఎవరు అవునన్నా.. కాదన్నా.. అందరూ ఒప్పుకోవలసిన అంశం. ప్రత్యేక హోదా విషయంలో రకరకాల జిమ్మిక్కులు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు కొన్ని సందర్భాలలో ప్రత్యేకహోదా ఉద్యమకారులపై అణచివేత ధోరణికి ప్రదర్శించారు. నాలుగున్నరేళ్ళ పాటు బిజెపితో పొత్తుల ముసుగులో అధికారాన్ని అనుభవించిన తెలుగుదేశం ఏనాడు ప్రత్యేక హోదా పై స్పష్టమైన నిర్మాణాత్మకమైన ముక్కుసూటితనంతో కూడిన విధానాన్ని అవలంబించలేదు. ఇది రాజకీయవిశ్లేషకులకు, మేధావులకు, విద్యావంతులకు స్పష్టంగా తెలిసిన విషయం. పొత్తుముక్కలైన తరువాతే ప్రత్యేకహోదాపై ప్రత్యేక ప్రేమ పెరిగిందన్న వాదనకు చంద్రబాబు అండ్‌కో బలంచేకూరుస్తున్నారు. మరోవైపు ప్రత్యేకహోదా విభనహామీల సాధన సమితిపేరుతో చలసాని శ్రీనివాసు తదితరులు గళమెత్తుతున్నారు. ఆమధ్య ప్రత్యేకహోదాపై సంచలన ప్రకటనలు చేసిన సినటుడు శివాజీ మాత్రం అడ్రస్సులేకుండా పోయారు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో అన్ని రాజకీయపక్షాలకు ప్రత్యేకహోదా ఓట్లను అందించే అక్షయ పాత్రగా కనిపిస్తోంది. ఈకారణంతో అంతా ప్రత్యేకహోదా పల్లవిపాడుకుంటూ ఎన్నికల క్షేత్రంలో ఓట్లవేటకు రంగంసిద్ధంచేసుకుంటున్నారు.

ఎవరికి లాభం..

ఆంధ్రప్రదేశ్‌కు ప్రతేకహోదా ఇస్తామంటూ కాంగ్రెస్ ఆంధ్రపదేశ్‌లో కోల్పోయిన ఉనికిని తిరిగి సంపాదించుకునేందుకు ప్రయత్నిస్తోంది. బిజెపికి ఎలాగూ ఎపిలో సిట్లు వచ్చే అవకాశాలు దాదాపు కనుమరుగైపోయిన పరిస్థితి. ఇకమిగిలింది తెలుగుదేశం, వైఎస్‌ఆర్ కాంగ్రెస్‌పార్టీలు. 2014లో టిడిపి, బిజెపిలకు మద్దతు పలికిని జనసేన కూడా ఎన్నికల బరిలో నిలిచింది. ప్రధాన పార్టీల విజయావకాశాలు దెబ్బతీసేస్థాయిలో జనసేన పావులకదుపుతోంది. అయితే ప్రధానపోరు వైసిపి, టిడిపిల మధ్యేనని రాజకీయవిశ్లేషకులు పేర్కొంటున్నారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలలో టడిపి, వైసిపిలతో జనసేన కూడా పోటీచేస్తుండటంతో ఎన్నికలసమరం ఆసక్తికరంగామారింది. ప్రత్యేక హోదా అంశాన్ని వైసిపి, జనసేనలతో పాటు టిడిపి కూడా ఓట్లు కైవసం చేసుకునేందుకు వ్యూహాలు రచిస్తోంది. రాబోయే ఐదేళ్ళ కాలంలో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకహోదా ఏపార్టీ ఇస్తే ఆపార్టీకి ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయభవిష్యత్ ఉంటుందనడంలో అతిశయోక్తిలేదు. అయితే రాజకీయ ప్రయోజనాలకోసమే ప్రతేకహోదా అంశాన్ని ఉపయోగించుకుంటే మాత్రం మరోసారి ఈపార్టీల చేతిలో ప్రజలు మోసపోవడం కాయం. ఏదిఏమైనప్పటికీ 2019 ఎన్నికల్లో ప్రధాన పార్టీలన్నింటికీ ఎంతోకొంత ఓటు బ్యాంక్‌ను అందించే కీలకాశంగా ప్రత్యేకహోదా మారడం గమనార్హం. ఇదే విషయాన్ని గత ఏడాదికాలంగా కోస్తా ఎన్‌కౌంటర్ ప్రత్యేక రాజకీయ కథనాల ద్వారా విశ్లేషణ అందిస్తోంది. ఇప్పుడు అదే నిజంకాబోతోంది.

అమృత్ పథకం అవకతవకలపై కమిటీని వేయాలి



మునిసిపల్ సాధారణ సమావేశం తోట సీతారామలక్ష్మి కౌన్సిల్ హాల్‌లో మునిసిపల్ ఛైర్మన్ కొటికలపూడి గోవిందరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో తాత రాజు మాట్లాడుతూ పైప్‌లైన్లు ఇష్టం వచ్చినట్లుగా లెవెల్స్ మెయింటెయిన్ చేయకుండా తక్కువ లోతులో కూడా వేశారన్నారు. నియమ నిబంధనలకు తిలోదకాలు ఇచ్చారన్నారు. అమృత్ పథకం నిర్మాణం నిర్లక్ష్యంగా జరుగుతుందన్నారు. అమృత్ పథకం నిర్మాణం, ఏర్పాటు ఎటువంటి దుష్ఫలితాలు ఇస్తుందో అనే అనుమానాలను వ్యక్తం చేశారు. మునిసిపల్ ఛైర్మన్ గోవింద్ స్పందిస్తూ కొన్నిచోట్ల పరిస్థితులను బట్టి తక్కువ లోతులో వేయవలసి వచ్చిందని, కమిటీని వేయడానికి తనకెటువంటి అభ్యంతరం లేదన్నారు. 28వ వార్డుకు చెందిన వైఎస్సార్ సిపి కౌన్సిలర్ సుంకర లీలా విజయలక్ష్మి తన వార్డులో తాగునీటి సమస్యపై నిర్లక్ష్యం వహిస్తున్నారని కౌన్సిల్ దృష్టికి తీసుకువచ్చారు. 8 నెలల క్రితం నుండి సర్రాజు గారి వీధిలో తాగునీటి సమస్యను తాను కౌన్సిల్, అధికారుల దృష్టికి తీసుకువస్తున్నా నేటి వరకు పరిష్కరించలేదన్నారు. ఒక దశలో పోడియం వద్ద ధర్నా చేయడానికి కూడా ఆమె సంసిద్ధమయ్యారు. అయితే ఛైర్మన్ తదితరులు ఆమెను వారించారు. పైప్‌లైన్ లీకులను కనిపెట్టడం కష్టంగా ఉన్న పరిస్థితుల్లోనే ఆలస్యమైంది తప్ప మరెటువంటి సమస్య లేదన్నారు. వాటర్ వర్క్స్ డిఇ రాజారావుపై ఛైర్మన్ గోవింద్ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. వెంటనే లీకేజీలను కనిపెట్టి మరమ్మతులు పూర్తి చేసి నీటి సమస్యను పరిష్కరించవలసిందిగా ఆదేశించారు. వైఎస్సార్ సిపి కౌన్సిలర్ పాలవెల్లి మంగ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను మునిసిపాలిటీలో వినియోగించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. నిధులు మురిగిపోయే అవకాశం ఉందని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్లు పనులు చేయడానికి ముందుకు రాకపోవడం వల్ల ఇటువంటి సమస్యలు తలెత్తిందని ఛైర్మన్ గోవింద్, మునిసిపల్ కమిషనర్ సిహెచ్.నాగనరసింహారావులు తెలిపారు. 8వ వార్డు కౌన్సిలర్ బొక్కా సూర్యకుమారి తన వార్డులో అభివృద్ధి పనులను పూర్తి చేయాలని, సైఫాన్ నిర్మించాలని డిమాండ్ చేశారు. కౌన్సిలర్ కొల్లి వరప్రసాద్ మాట్లాడుతూ పట్టణంలో ట్రాఫిక్ సమస్య పెరిగిపోతుందని, దానిని పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. యనమదుర్రు డ్రెయిన్‌పై నిర్మించిన వంతెనలకు అప్రోచ్ రోడ్లను ఏర్పాటు చేయాలని కోరారు. స్టాండింగ్ కౌన్సిల్ సభ్యునిగా కెవిఎస్ ప్రసాద్‌ను తిరిగి నియమించడానికి కౌన్సిల్ ఆమోదించింది. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ ఛైర్మన్ ముదునూరి సూర్యనారాయణ రాజు, మహ్మద్ అల్లావుద్దీన్ నౌషాద్, వేంద్ర విజయదుర్గ, ఎంఇ సిహెచ్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'స్మార్ట్ విలేజ్' లక్ష్యంగా ఎంపిడివోలు పనిచేయాలి

నాయకులు,స్మార్ట్ పార్టనర్స్ కలిసి పని చేయాలన్నారు. వార్డుల అభి వృద్ధికి కావలసిన నిధులను వివిధ సంస్థలు, దాతల నుండి సేకరించ డానికి చర్యలు చేపట్టాలన్నారు. ఎంపిడిఓలు, డివిజనాల పంచాయతీ అధికారులు, ఐసిడిఎస్, ఇంజనీర్లు తదితరులు స్మార్ట్ వార్డులు, విలేజీల అభివృద్ధిలో తమ సహకారాన్ని అందించి, ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకు వెళ్ళారని, తద్వారా మంచి ఫలితాలు సాధించడం జరిగింద న్నారు. బబౌరుగుపూడి పంచాయతీలో సర్పంచ్ వివిధ రకాలుగా నిధులు సేకరించి పనులు చేయడం వలన మంచి ఫలితాలు వచ్చాయన్నారు. అలాగే రాజోలులో అంగన్‌వాడీ భవనాల నిర్మాణం, అవెన్యూ ప్లాంటే షన్, రోడ్లు నిర్మాణాలు చేపట్టారన్నారు. అదే విధంగా ఎ.వి.నగరంలో ఆర్థిక శాఖామాత్యులు, జియంఆర్ వరలక్ష్మి సంస్థ యువతకు శిక్షణ ఇచ్చి పని కల్పిస్తున్నారని, మంచి ఫలితాలు కనబడుతున్నాయని, గ్రామంలో రోడ్లు వేశారని అభివృద్ధ పనులు చేపట్టారని కలక్టర్ తెలి పారు. ప్రభుత్వం ప్రారంభించిన ఈ కార్యక్రమం చాలా మంచిదని, గ్రామాలు, వార్డుల అభివృద్ధికి సహకారం ప్రభుత్వం ఇస్తుందని, ఆయా గ్రామాలు, వార్డులలో అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఒక్క ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వమే స్మార్ట్ గ్రామాలు, వార్డుల అభివృద్ధికి శ్రీకారం చుట్టిందని, ఈ పోర్టాళలో పార్టనర్స్ రిజిస్టర్ చేసుకుని, గ్రామం, వార్డులను అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఎంపిడిఓలు అందుబాటులో ఉన్న పథకాలకు సం బంధించిన నిధులను వినియోగించి అభివృద్ధి చేయడానికి స్మార్ట్ వార్డు లు, గ్రామాల పార్టనర్స్‌కు సూచనలు అందజేయాలన్నారు. ఎంపిడిఓలు ఫిబ్రవరి నెలలో పింఛన్‌ల పంపిణీ కార్యక్రమానికి ప్రతీ గ్రామ పంచాయతీలో స్టేజి ఏర్పాటు చేసి పంపిణీ చేయాలని, పింఛనుదారుల అనుభవాలను మాట్లాడించాలన్నారు. క్లస్టర్‌లు 1,2,3,4 లో క్లస్టర్-1 కు 2వతేదీన, 2వ క్లస్టర్‌కు 3వతేదీన, అలాగే వరుస రోజుల్లో అంద జేయాలన్నారు. పింఛన్ల నిధులు వెంటనే రిలీజ్ చేయాలని డిఆర్‌డిఏ పిడిను కలక్టర్ ఆదేశించారు. డివైస్‌లను సిద్ధం చేసుకోవాలని ఎంపిడి ఓలను ఆదేశించారు. అదే విధంగా పసుపు కుంకుమ పథకంలో లబ్ది దారులకు సంబంధిత సొమ్మును కూడా అందజేయాలన్నారు. ఈ కార్య క్రమంలో జన్మభూమి ప్రత్యేకాధికారులు కూడా పాల్గొంటారని కలక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఇఓ బి.విద్యాసాగర్ మాట్లాడుతూ గ్రామాల్లో చెత్త నిల్వ ఉంచకూడదని, ఎప్పటికప్పుడు చెత్తను, వ్యర్థాలను సేకరించి, డంపింగ్‌యార్డ్‌లకు తరలించాలన్నారు. కాలువల్లో చెత్త వేయడం వలన కాలువలు పారక అంటు రోగాలు ప్రబలి ప్రజలు అనారోగ్యాలు పాలవుతున్నారని స్మార్ట్ గ్రామాలు, వార్డుల్లో పారిశుధ్యం, పరిశుభ్రత నిర్వహించాలన్నారు. తొలుత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా కలక్టర్ కార్తికేయ మిశ్రా, జేసి-2 సిహెచ్..సత్తిబాబు, జడ్‌పి సిఇఓ విద్యాసాగర్, ఎంపిడిఓలు తదితరులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలక్టర్ -2 సిహెచ్. సత్తిబాబు, స్మార్ట్ ఆంధ్రప్రదేశ్ ఫౌండేషన్ డిప్యూటీ సిఇఓ ఎస్.విజయ్ కుమార్, టీమ్ మెంబర్స్ విజయ్ కుమారి, కళ్యాణ్ కుమార్, శేషాద్రి, ఎంపిడిఓలు, స్మార్ట్ పార్టనర్స్ తదితరులు పాల్గొన్నారు.

మహాత్మాగాంధీ 71వ వర్ధంతిని బుధవారం జగ్గంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మరోతి శివగణేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక పంచాయతీ కార్యాలయం ఎదురుగా గల మహాత్మా గాంధీ విగ్రహానికి పూలదండలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో వత్సవాయి బాబు, ఎ.వి.సుధాకర్, డాక్టర్ నక్కా సత్తిబాబు, గంగ, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



మురుగు పారని మున్సిపాలిటీ

- దోమల వృద్ధికి కేంద్రాలుగా డ్రైనేజీలు





కోస్తా ఎన్ కౌంటర్, యానాం : మున్సిపాలిటీలో ఎక్కడ చూసిన దోమలు విజ ృంభిస్తున్నాయి. సాయంత్రమైతే చాలు ఇళ్లల్లో వుండలేక పోతున్నాం.ముఖ్యంగా మున్సిపాలిటీ పరిధిలో కొన్నిచోట్ల దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి. దోమ తెరలు, దోమల మందులు ఎన్ని వాడినా ప్రయోజనం వుండటం లేదు. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా వుండటం వల్లే పరిస్థితి ఇలా తయారైందనీ ప్రజలు వాపోతున్నారు. ప్రతి సంవత్సరం ఇదే పరిస్థితి. మునిసిపాలిటీ అధికారులు కూడా చూసీ చూడనట్టుగా వుంటున్నారు. దోమల మందు పిచికారి కూడా ఎప్పుడో, గుర్తుకు వచ్చినప్పుడు చేస్తున్నారు. అసలే సీజనల్ వ్యాధులతో సతమతమవుతూ వుంటే ఇప్పుడు దోమలతో విషజ్వరాలు ప్రబలుతాయేమోనని భయమేస్తోందని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. తక్షణమే అధికారులు స్పందించి డ్రైనేజీలు శుభ్రం చేయించి ప్రజలు ఆరోగ్యాలను కాపాడాలని కోరుకుంటున్నారు.అలాగే అధికారులు దోమల నివారణకు తగు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

ఏపీలో వాహనాలకు ఒకే సిరీస్

సత్వరం ప్రజలకి అందుబాటులో తేవాలని తాను బాధ్యతలు చేపట్టినపుడు చంద్రబాబు ఆదేశించినట్లు రవాణా శాఖ కమిషనర్ బాల సుబ్రహ్మణ్యం తెలి పారు. సాఫ్ట్‌వేర్ రూపొందించి కేవలం 58 రోజుల్లో అన్ని రకాల సేవలు ఆన్‌లైన్‌లోకి తెచ్చామని ఆయన వివరించారు. వాహనం కొన్నవారికి పర్మినెంట్ నెంబర్ రావడానికి గతంలో రెండు నెలలకుపైగా వేచి చూడాల్సి వచ్చేదని, ఇప్పుడు వాహనం కొన్న వెంటనే షోరూమ్‌లోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభించి అమలు చేస్తున్నామన్నారు. రవాణా శాఖ లోని 83సేవల్లో 70 రకాల సేవలను ఆన్‌లైన్ ద్వారా అందిస్తున్నామని బాలసుబ్రహ్మణ్యం తెలిపారు.

రౌడీషీటర్లు నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు



తీసుకురావాలని, వారిపై ఎప్పుడూ నిఘా ఉంటుందని, కేసుల్లో ఉంటే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, నేరాలు జరగకుండా సహకరించాలని, సంఘ విద్రోహక చర్యలకు పాల్పడకుండా మెలగాలని సూచించారు. రౌడీ షీటర్స్ ఎవరు కూడా సంబంధిత ఆఫీసర్ కు తెలియకుండా తమ ఫోన్ నెంబర్ మార్చడం కానీ, ఫోను స్విచ్ ఆఫ్ చేయడం చేయకూడదని అలా చేసిన వారిపై కఠినంగా వ్యవహరించాల్సి ఉంటుందని హెచ్చరించారు. అలాగే సత్ప్రవర్తన కలిగిన వారిని రౌడీ షీట్ నుంచి తీసేస్తామని, ఈ తరుణంలో ఇటీవల కాలంలో అలా ఇద్దరిని రౌడీషీట్ నుంచి తొలగించామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో టూటౌన్ సిఐ నాగమురళి, కాకినాడ రూరల్ సర్కిల్ సిఐ పి. ఈశ్వరుడు, ఇంద్రపాలెం ఎస్సై విజయ శంకర్, సిబ్బంది పాల్గొన్నారు.

రూ. 120 కోట్లతో 'ఫుడ్ బాస్కెట్'

విలువచేసే 6 రకాల పౌష్టికాహారాలను 'ఫుడ్ బాస్కెట్' పథకం ద్వారా అందిస్తామన్నారు. ఇందుకోసం గిరిజన ప్రాంతాలలో 300 గిరి సేవా కేంద్రాలను ఏర్పాటుచేస్తున్నామన్నారు. ఇందుకోసం మొదటి విడతగా 40 కోట్ల రూపాయలను మంజూరు చేస్తున్నామన్నారు. జిల్లాలో మధ్యాహ్న భోజన పథకంలో ఏదైనా సమస్య వచ్చినట్లయితే జాయింటు కలెక్టరు వారి దృష్టికి తీసుకువచ్చినట్లయితే వెంటనే పరిష్కరించడం జరుగుతుందన్నారు. అంతేకాక మధ్యాహ్న భోజన పథకం ఎక్కడైనా సక్రమంగా అమలు కాకపోతే విజయవాడలోని ఫుడ్ కమీషన్ కార్యాలయంనకు లేఖ ద్వారా లేదా టోల్ ఫ్రీ నెం .18004252388 నెంబరుకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చున్నారు. అవకతవకలపై ఎవరినీ ఉపేక్షించబోమని, ఫిర్యాదు అందిన వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతీ ఒక్కరికీ పౌష్టికాహారం అందించాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఫుడ్ కమీషన్ పనిచేస్తుందన్నారు. అనంతరం చేగొండి పల్లిలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ వసతి గ ృహంలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా అమలు జరగకపోవడంపై కమీషన్ ఛైర్మన్ పుష్పరాజ్ అసంతృప్తిని వ్యక్తం చేశారు. చైర్మన్ వెంట ఐటిడిఎ ప్రోజెక్టు అధికారి హరిదేంద్రియప్రసాద్, ఫుడ్ కమీషన్ మెంబరు సెక్రటరీ జి.రవిబాబు, సభ్యులు విజయకుమార్, శ్రీ శ్రీనివాసరావు, జి.కృష్ణమ్మ, డా.స్వర్ణగీత, ఆహార కమీషన్ జాయింటు డైరెక్టరు శ్రీమతి రంగకుమారి, డియస్వో మోహన్ బాబు, ప్రభ ృతులు పాల్గొన్నారు.

లీకేజీల బెడద.. దారంతా బురద

చేస్తున్నారు. కానీ నాణ్యతతో కూడిన పైపులు వాడుక పోవడం వల్లే లీకేజీలు ఏర్పడుతున్నాయని దీనితో నీరు వృధాగా పోతుందని పలువురు ఆరోపణలు చేస్తున్నారు.

నిత్యం రహదారి బురద మయమే..

మంచినీటి పైపు లీకేజీ వల్ల నిత్యం రహదారి బురదతో దర్శనమిస్తుంది. జాతీయ రహదారికి ఆనుకుని జగదాంబ ఆలయం పక్కన ఈ లీకేజీ ఏర్పడింది. దీనితో జీలుగుమిల్లి ప్రధాన సెంటర్ నుండి మక్కినవారి గూడెం వెళ్లే రహదారిపై కిలోమీటర్ మేర లీకేజీ నీరు నిలవడంతో బురదమయంగా కనిపిస్తుంది. అసలే గోతులతో అస్తవ్యస్తంగా మారిన ఈ రహదారిపై లీకేజీ నీరు నిలవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత నెలరోజుల బట్టి మంచినీరు ప్రధాన రహదారిపై ఇలా వృధాగా పోతున్న పంచాయితీ అధికారులు పట్టించుకోక పోవడం గమనార్హం మంచి నీటి వ ృధాతో పాటు రహదారి చిద్రంగా మారడంతో ప్రజల ఇబ్బందులు వర్ణనాతీతం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకుని మంచినీటి లీకేజీలను ఆపాలని స్థానికులు కోరుచున్నాను.



వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

కోస్తా ఎన్ కౌంటర్, ఏలేశ్వరం : వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. పట్టణానికి చెందిన మండల పెన్సనర్స్ అధ్యక్షులు ఉద్ధగిరి సోమరాజు తండ్రి జ్ఞాపకార్థం దుప్పట్లు పంపిణీచేశారు. ఈకార్యక్రమనికి ముఖ్య అతిథిగా ప్రముఖ వైద్యులు విజయబాబు హాజరై వృద్ధులకు సుమారు 30 మందికి దుప్పట్లు అందచేశారు. ఈసందర్భంగా విజయబాబు మాట్లాడుతూ సోమరాజు తండ్రి జ్ఞాపికగా పేదలకు దుప్పట్లు పంపిణీ చెయ్యడం చాలా ఆనందకరమైన విషయమన్నారు. ఈకార్యక్రమంలో కటకం కిరీటి, అలమండ వెంకట దుర్గా ప్రసాద్, బళ్ల శ్రీరాములు, దాసరి నాగేశ్వరరావు, సీతారాం, చంటి, దాసరి సత్యనారాయణ, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాస్‌కు ఘన సత్కారం



కోస్తా ఎన్ కౌంటర్, అంబాజీపేట : పి గన్నవరం నియోజకవర్గం అంబాజీపేట మండల సాక్షి రిపోర్టర్, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి శ్రీనివాస్ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కోశాధికారిగా ఎన్నికైన సందర్భంగా ప్రెస్క్లబ్ ఆధ్వర్యంలో శ్రీనివాస్ ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ ఫెడరేషన్ కు చేసిన సేవలకు గుర్తింపుగా రాష్ట్ర కోశాధికారి పదవి అంబాజీపేట ప్రెస్ క్లబ్ కార్యదర్శి కి దక్కడం అభినందించదగ్గ విషయం అన్నారు. రాష్ట్ర స్థాయిలో ఫెడరేషన్ కు మరిన్ని సేవలందించి ఎన్నో ఉన్నత పదవులు పొందాలని అన్నారు . అంబాజీపేట మార్కెట్ యార్డు గెస్ట్ హౌస్ లో జరిగిన సత్కార సభలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు పళ్ల బాబ్జీ కోశాధికారి ఎంవీ దుర్గాప్రసాద్ సహాయ కార్యదర్శి జె రాంప్రసాద్ సభ్యులు ప్రజాశక్తి రిపోర్టర్ కొత్త పల్లి ప్రకాశ్ పేపకాయల రాజు దంగేటి సోమేష్ గుత్తుల ఏడుకొండలు శ్రీనివాస్‌ను ఘనంగా సన్మానించారు.

ప్రకృతి వ్యవసాయంపై

రైతులు దృష్టి సారించాలి



కోస్తా ఎన్ కౌంటర్, జీలుగుమిల్లి : విదేశీ పరిజ్ఞానం వదిలి పెట్టి వ్యవసాయంలో పెట్టుబడిలేని ప్రకృతి వ్యవసాయంపై రైతులు దృష్టి సారిస్తే ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని ప్రకృతి వ్యవసాయ సి.ఆర్.పి జనార్దన్ రావు అన్నారు. మండలంలోని వంకావారిగూడెం గ్రామంలో కుంజా రాజులు జీడితోటలో బుధవారం ప్రక ృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రసాయన ఎరువుల కంటే ప్రకృతి పరమైన ఎరువులను వాడిన రైతులకు వ్యవసాయం లాభసాటిగా ఉంటుందని అన్నారు. అలాగే రైతు తోటలో పూత, పిందె వృద్ధి చెందడానికి పంచగవ్య ద్రావణాన్ని పిచికారీ చేయించారు. ఘన ద్రావజీవమ ృతం, పంచగవ్య, వేపపిండి తదితర మందులు వాడితే పంట దిగుబడి పెరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో సిఏ నాగేశ్వరరావు, ఐ.సి.ఆర్.పి ఎన్ దుర్గారావు, డ్వాక్రా సంఘం మహిళలు నాగలక్ష్మి, కుంజా కుమారి పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టంతో జైళ్ళలో మానసిక రోగులకు మెరుగైన వైద్యం

-మానవ హక్కుల కార్యకర్త బాలాజీ ప్రసాద్ పాండే చొరవతో



కోస్తాఎన్‌కౌంటర్, రాజమహేంద్రవరం క్రైం : బీహార్ రాష్ట్రంలో జైళ్ళలో మగ్గుతున్న 128 మంది మానసిక రోగులను జైళ్ళలో నుంచి మానసిక చికిత్స కేంద్రాలకు (ఆసుపత్రులకు) మార్చి మెరుగైన చికిత్స అందించాలని రాజమండ్రికి చెందిన మానవ హక్కుల కార్యకర్త బాలాజీప్రసాద్ పాండే చేసిన పోరాటం ఫలించింది. జాతీయ మానవ హక్కుల కమీషన్‌కు పాండే రాసిన లేఖతో కదలిక వచ్చింది. సమాచార హక్కు చట్టం ద్వారా మానసిక రోగులకు సంబందించి సమాచారాన్ని అందించాలంటూ జాతీయ మానవ హక్కుల సంఘానికి లేఖ రాసారు. దీంతో జస్టిస్ డి.మురుగేషన్ బీహార్ మానవ హక్కుల కమీషన్‌కు దీనిపై వివరణ కోరారు. అయితే 2016 నుంచి ఖైదీలకు సంబందించి మానసిక రోగుల సమాచారానికి సంబందించి ఫైల్ కనిపించడం లేదంటూ బీహార్ మానవ హక్కుల సంఘం సమాదానం ఇచ్చింది. దీంతో జాతీయ మానవ హక్కుల సంఘం బీహార్ జైళ్ళో మగ్గుతున్న మానసిక రోగులను పరిశీలించి, పరీక్షించి తగిన చికిత్స, మెరుగైన వైద్య సేవలు అందించాలంటూ జాతీయ మానవ హక్కుల కమీషన్ ఆదేశాలు జారీ చేసింది. బాలాజీ పాండే చేసిన కృషితో బీహార్ జైళ్ళలో మగ్గుతున్న మానసిక రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేందుకు మార్గంలో సుగమమైంది.

మహాత్మునికి నివాళులు

వైసిపి ఆధ్వర్యంలో బాపూజీ 71వ వర్ధంతి



కోస్తా ఎన్ కౌంటర్, కాకినాడ రూరల్ : భారత స్వాతంత్ర్య పోరాటాన్ని, గాంధీజీని విడదీసి చూడలేం అని, అలాంటి మహాత్ముడి జీవితం నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని వైకాపా రూరల్ మండల విద్యార్థి విభాగం అధ్యక్షుడు గీసాల వీరబాబు పేర్కొన్నారు.బుధవారం కాకినాడ రూరల్ మండలం ఇంద్రపాలెంలో వైకాపా కాకినాడ పార్లమెంటరీ జిల్లా అధ్యక్షుడు రూరల్ కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు పిలుపుమేరకు గీసాల వీరబాబు ఆధ్వర్యంలో 71 వ వర్ధంతి కార్యక్రమం పార్క్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 20వ శతాబ్దంలో మానవాళిని అత్యధికంగా ప్రభావితం చేసిన నాయకుల్లో ముందు వరుసలో నిలిచే మహానుభావుడు మహాత్మా గాంధీ అని అన్నారు. చేత కర్రబట్టి, నూలు వడకి, మురికివాడలు శుభ్రం చేసి, అన్ని మతాలూ, కులాలూ ఒకటే అని చాటారున్నారు. సత్యాగ్రహం, అహింస పాటించడానికి ఎంతో ధైర్యం కావాలని నిరూపించారనీ,రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యాలయంలో గాంధీజీ వర్ధంతి

- నివాళులర్పించిన నాయకులు, కార్యకర్తలు





కోస్తా ఎన్ కౌంటర్, కాకినాడ రూరల్ : మహాత్మా గాంధీ సిద్ధాంతాలు నేటి పాలకులు, ప్రజలకు ఎంతో స్ఫూర్తిదాయకమని, ప్రపంచదేశాలకే అనుసరణీయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షులు రూరల్ మండల ఇంచార్జ్ ముల్లు నులుకుర్తి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం కాకినాడ నగరం కాంగ్రెస్ కార్యాలయం కళావెంకట్రావు భవనం నందు జాతిపిత మహాత్మా గాంధీ 71 వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు, కార్యకర్తలు నివాళులర్పించారు. నులుకుర్తి మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి గాంధీజీ అని, జనవరి 30.1948 సాయంత్రం 5.17 నిమిషాలకు బిర్లా నివాసంలోని ప్రార్థనా సమావేశ మందిరానికి వెళుతుండగా హత్యకు గురయ్యా రన్నారు. ప్రార్థనా సమావేశానికి వెళుతుండగా ఆయనకు నాథూరాం గాడ్సే ఎదురుపడ్డాడనీ, గాంధీకి నమస్కరించి, మూడుసార్లు కాల్పులు జరిపాడన్నారు. గాంధీకి అక్కడికక్కడే కుప్పకూలిపోయారని, భారత జాతి ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందన్నారు, బాపూజీ మనకు దూరమై డబ్బై సంవత్సరాలు గడిచినా జాతిపితగా ప్రజల గుండెలలో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. భారతీయులుగా ఆయన నమ్మిన సిద్ధాంతాలను ఆచరించినపుడే ఆయన ఆశయాలకు ఒక అర్థం, పరమార్థం అని స్పష్టం చేశారు. అనంతరం స్థానిక గాంధీ భవన్‌లో గాంధీజీకి నూలుదండల హారముగా అలంకరణ చేశారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు ఆకుల వెంకట రమణ, పి సి సి కార్యదర్శి విలియం హీరీ,పెదబాబు (నేమాం),బాజిబోయిన వెంకటేష్ నాయుడు, తుమ్మలపల్లి వాసు, కడియాల శ్రీను, దాట్ల గాంధీ రాజు, జవహర్ అలీ, గోపాల కృష్ణ, పిల్లి శ్రీను, కంబాల రాజబాబు, బి. లలిత, ధనకోటి తదితరులు పాల్గొన్నారు.

గాంధీజీకి ఘన నివాళి



కోస్తాఎన్‌కౌంటర్, కడియం : జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా కడియం గ్రామంలో గల మహాత్మా గాంధీ విగ్రహానికి దుళ్ల వాసవి క్లబ్ తరఫున పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దుళ్ల వాసవి క్లబ్ ప్రెసిడెంట్ గ్రంధి సత్తిరాజు, సెక్రటరీ సింగంశెట్టి బాబు రావు,వవ జిల్లా ఆర్యవైశ్య ఆర్గనైజింగ్ సెక్రటరీ వారణాసి గుప్తా, జిల్లా ఆర్యవైశ్య సోషల్ మీడియా చైర్మన్ కంచర్ల మూర్తి, జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం ఉపాధ్యక్షులు తమ్మన సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

మాధవరాయుడు పాలెంలో..



జాతిపిత మహాత్మా గాంధీ గారి వర్ధంతి పురస్కరించుకొని బుధవారం మాధవరాయుడు పాలెం గ్రామం నందు కడియం మండలం విద్యాశాఖ అధికారి వి లజపతిరాయ్లా మాధవరాయుడు పాలెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఆవరణలో గాంధీ చిత్రపటానికి ఉపాధ్యాయులతో కలిసి గాంధీ గారి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా లజపతిరాయ్ మాట్లాడుతూ అహింస పరమ ధర్మం గా ఎంచుకుని గాంధీజీ తన శాంతియుత మార్గంలో భారతదేశానికి స్వతంత్రం సాధించాడనికి ముఖ్య కారకుడని ఈయన నిడారంబరం జీవితం తన నిడారంబరం కి నిదర్శనంగా ఒక్క కొల్లాయి గుడ్డ ధరించడంతో నిడారంబరం నిలువెత్తు నిదర్శనం అని ఉప్పు సత్యాగ్రహం చౌరా చౌరా సంఘటనలు సైమన్ కమిషన్ బ్రిటిష్ ప్రభుత్వంతో రాయబారం రౌండ్ టేబుల్ సమావేశంకి భారత దేశానికి తరఫున రాయబారం ద్వారా ఒక ప్రత్యేక స్థానం వహించారు అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు డీఈవో సతీమణి ఉషా నాగరాణి బాయి, నాగేశ్వరరావు పి ఈ టి డేవిడ్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

ధవళేశ్వరంలో..



జాతిపిత మహాత్మా గాంధీ గారి వర్ధంతి పురస్కరించుకొని బుధవారం రాజమహేంద్రవరం రూరల్ ధవళేశ్వరం గ్రామం నందు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ ఆకుల వీర్రాజు కార్యకర్తలతో కలిసి గాంధీ గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏలేశ్వరంలో..



స్వాతంత్ర్యోద్యమంలో అహింసా మార్గంలో గాంధీజీ సాధించిన పోరాటం అందరకీ స్ఫూర్తిదాయకమని పట్టణ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వట్టి వెంకటరమణ పేర్కొన్నారు. పట్టణంలో స్థానిక రూపులమ్మ అమ్మవారి ఆలయం వద్ద హెల్పింగ్ యూత్ ఆధ్వర్యంలో మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. యూత్ సభ్యులు రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈకార్యక్రమంలో పి. వెంకటేష్, ముద్దుల స్వరూప్, గుర్రం లోవరాజు, తోట వెంకటరావు, పిండి శివ, అంజూరి క ృప, రమణ, నక్కా వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

ఉండవల్లి ఉమ్మడిపోరు పిలుపు హాస్యాస్పదం

కోస్తాఎన్‌కౌంటర్, రాజమహేంద్రవరం : చివరి బంతి, చివరి బంతి అని ఆంధ్ర రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టుపెట్టిన వారి బృందంలో ఒకడైన మాజీ ఎంపి ఉండవల్లి అరుణ్‌కుమార్ ఉమ్మడిపోరుకు పిలుపునివ్వటం హాస్యాస్పదంగా వుందని రాష్ట్రీయ ప్రజాకాంగ్రెస్ అధ్యక్షుడు మేడా శ్రీనివాస్ ఆశ్చర్యాన్ని వెలిబుచ్చారు. అసెంబ్లీ తీర్మానాలకు, పార్లమెంట్ ప్రకటనలకు చట్టబద్దత లేని నేటి పాలనలో ఉమ్మడిపోరుకు మరోసారి అసెంబ్లీ తీర్మానం, పార్లమెంట్ తీర్మానాలకు సూచించటం హాస్యాస్పదమని బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన విమర్శించారు. మాజీ ఎంపి ఉండవల్లి అధ్యక్షతన విజయవాడ హోటల్ ఐలాపురంలో జరిపిన వివిధ రాజకీయ పక్షాల సమవేశంలో పాల్గొన్నవారిలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, కాంగ్రెస్ సీనియర్ నేత తులసిరెడ్డి, ముప్పాళ్ల నాగేశ్వరరావులు మినహా మిగిలిన అందరూ అధికార, అనధికార రాజకీయ ముసుగు వ్యాపారస్తులేనని, 2019 ఎన్నికల అనంతరం మరోసారి ఆంధ్ర రాష్ట్ర ప్రయోజనాలకు ఆటంకం కల్పించి వ్యక్తిగత ప్రయోజనాలు పొందటమే లక్ష్యంగా కొత్తనాటకానికి రాజకీయ కుట్రసాగిస్తున్నారని ఆయన ఆరోపించారు. అన్ని వనరులు వున్న ఆంధ్ర రాష్ట్ర ప్రయోజనాలు ఆనాడు సమైక్యాంధ్ర ముసుగులో సీమాంధ్ర ఉద్యమం అంటూ ఉద్యమ లక్ష్యాన్ని పక్కదారి పట్టించి అడ్డగోలు విభజనకు సహకరించిన బృందసభ్యులలో ఉండవల్లి ఒకరు కాదా అని మేడా శ్రీనివాస్ ప్రశ్నించారు. గతంలో పవన్ కళ్యాణ్ నేతృత్వంలో సంయుక్త నిజనిర్ధారణ కమిటీకి ఉండవల్లి అరుణ్‌కుమార్ నేతృత్వంలో మమ అనిపించిన వివిధ రాజకీయపక్షాల సమావేశానికి పెద్ద తేడా ఏమీ కనబడటం లేదని, వీరి బృందాన్ని రాష్ట్ర ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ఏదోఒక రాజకీయ కుట్రపూరిత వర్గానికి మేలు చేయటం కోసమే ఎన్నికల ముందు ఈ బృందాలు మెరుస్తుంటాయని, రెవెన్యూ లోటు,రాజధాని సాయం, ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజి ఇవ్వాల్సింది, ఇచ్చింది, రావాల్సింది అని లెక్కలు చెప్పి ముందు వారి నిజాయితీని నిరూపించుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్‌కి దక్కాల్సిన లక్ష కోట్ల ఆస్తుల కేటాయింపుపై పట్టుపట్టి సాధించకుండా ఆంధ్రాకు అన్యాయం చేసిన వైనం వెనుక వ్యూహాత్మక కుట్ర లేదా అని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రం విడిపోదు అని చివరి వరకు చివరి బంతి వుంది అని రాష్ట్ర ప్రజలను నమ్మించి పెప్పర్ స్ప్రేతో ఆంధ్రుల ఉద్యమ ప్రతిష్టను నీరుగార్చింది ఉండవల్లి బృందం కాదా అని ఆయన ప్రశ్నించారు. పార్లమెంట్ తలుపులు మూసివేసి విభజన జరిపారు అని చెప్పుకునే ఉండవల్లి ఆ తలుపుల మూసివేతకు సహకరించారని



మేడా శ్రీనివాస్ విమర్శించారు. ఎంతో ప్రతిష్టాత్మకమైన రాష్ట్ర పునర్విభజన చట్టంపై సుప్రీంకోర్టులో దాఖలైన వాజ్యంపై అత్యుత్సాహం ప్రదర్శించి నీరుగార్చే ప్రయత్నం ఉండవల్లి చేశారని ఆయన గుర్తు చేశారు. పదేళ్లు ఉండవల్లి పార్లమెంట్ ప్రాతినిధ్యంలో నియోజకవర్గానికి, రాష్ట్రానికి, రాష్ట్ర ప్రయోజనాలకు ఏ ఒక్క మేలైనా చేసారా అని ప్రశ్నించారు. తాను పార్టీ మనిషిని అని గొప్పలు చెప్పుకునే ఉండవల్లి సమైక్యాంధ్ర పార్టీ స్థాపకుల లో ఒకరిగా నిలిచి చివరి వరకు ఆంధ్రప్రదేశ్ ప్రజలను నట్టేట ముంచే ప్రయత్నాలు సాగించలేదా అని ప్రశ్నించారు. ఉవ్వెత్తున లేచిన సమైక్యాంధ్ర ఉద్యమం చేస్తూనే సోనియాగాంధీ కరీమ్‌నగర్ సభలో రాష్ట్ర విభజన సరైన చర్య అని తానే సూచించానని విభజన అనంతరం ఉండవల్లి గొప్పలు చెప్పుకోలేదా అని నిలదీశారు. ఉండవల్లి వారి బృందం ఆంధ్రప్రదేశ్‌కి చేసిన అన్యాయాన్ని గమనించిన ప్రజలు వారి రాజకీయ చిరునామాను గల్లంతు చేసారన్నారు. ఉండవల్లి నేరుగా పాత్ర పోషించే ఆ రాజకీయ పార్టీని ఆంధ్రులు దూరంగా పెడతారు అని ప్రధాన పార్టీలు గమనించి ఉండవల్లి సేవలను కోవర్టు రూపంగా వినియోగించుకుంటున్నారని, వీరిని ఏఒక్క ఆంధ్రుడు నమ్మే స్థితిలో లేరని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఉండవల్లిని ప్రజాజీవితం నుండి ప్రజలు బహిష్కరించారని, ఉండవల్లి ద్వారా రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీసి స్వప్రయోజనాలు పొందుదామని అనుకుంటున్న ఏ రాజకీయపార్టీకైనా భంగపాటు తప్పదని ఆయన పేర్కొన్నారు. ఉద్యమ పార్టీలు ఉండవల్లి పట్ల దూరంగా వుండాలన్నారు. ఉమ్మడి పోరు ముసుగులో తెరవెనుక రాజకీయ ప్రయోజనాలకు మార్గం చేసుకునే కుట్రకు ఉండవల్లి ద్వారా కొత్తరోడ్డు వేసుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. ఉండవల్లి నిర్వహించిన విజయవాడ సమావేశ వ్యూహకర్తలు, ప్రోత్సాహకుల కుట్ర త్వరలోనే బహిర్గతమవుతుందని, ఉండవల్లికి సినీ నటుల ప్రక్కన కూర్చొని ఫోటోలు దిగటమంటే ముందు నుండి ఆసక్తి వుందన్నారు. ఉండవల్లి ఉపన్యాసాలు, సభలు, చర్యల పట్ల రాష్ట్ర ప్రజలు అప్రమత్తంగా వుండి ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాలను కాపాడుకోవాలని మేడా శ్రీనివాస్ ప్రజలకు పిలుపునిచ్చారు.

120 ఏళ్ళుగా సాంప్రదాయబద్ధంగా రజకుల పూజ

కోస్తాఎన్‌కౌంటర్, భీమవరం : భీమవరం పట్టణంలో 18 వ వార్డు పేరంటాల రజకుల చెరువు వద్ద శ్రీ ఆదిలక్ష్మి రజక సంఘం వారి ఆధ్వర్యంలో సాంప్రదాయబద్ధంగా బల్లాల పూజా కార్యక్రమం నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ మా తాతల తాతల కాలం నుండి సుమారు 120 సంవత్సరాల పైబడి ఈ బల్లల పూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆనాటి తరం నుండి ఈనాటి తరం వరకు పేరంటాలమ్మ తల్లి ని భక్తిశ్రద్ధలతో పూజించుకుంటామని . సంక్రాంతి పండుగ సందర్భం నుండి పదిహేను రోజులపాటు సంఘ కట్టుబాటుతో ఈ పదిహేను రోజుల పనులకు విశ్రాంతి ఇచ్చి తదుపరి ఆఖరు రోజు గా ఘనంగా పొలాలు పూజా కార్యక్రమం నిర్వహిస్తామని ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు కుటుంబ సమేతంగా పేరంటాలు చెరువు చుట్టూ ప్రదర్శనలు చేసి అనంతరం పేరంటాలమ్మ తల్లికి పసుపు సమర్పించుకుంటారు ధూప దీప నైవేద్యాలతో పూజిస్తారు సంఘ సేవకుడు అల్లు శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా లోక శాంతి కొరకు అందరూ అందరూ. ఆనందంగా సంతషంగా ఉండాలని కోరుకుంటూ పూజ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. పేరంటాలు చెరువుగట్టు కమిటీ అధ్యక్షుడు కర్యవర్గాపు సభ్యులు రజక యూత్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

రేటు తగ్గుతుందని తీసుకున్నారా?



నిధి అగర్వాల్

ఇండస్ట్రీలో చాలామంది హీరోయిన్లు ఉన్నారు. కానీ ఏరికోరి ఇస్మార్ట్ శంకర్ లో రామ్ సరసన నిధి అగర్వాల్ ను ఎంపిక చేశారు. ఈ మేరకు అఫీషియల్ స్టేట్ మెంట్ కూడా ఇచ్చేశారు. ఇప్పటివరకు ఒక్క హిట్ కూడా ఇవ్వని నిధిని ఆఘమేఘాల మీద ఎంపిక చేయడం చూసి అంతా ముక్కున వేలేసుకున్నారు. నిధి అగర్వాల్ నటించిన మూడు సినిమాలు మున్నా మైఖేల్ (హిందీ), సవ్యసాచి, మిస్టర్ మజ్ను.. మూడు ఢమాల్ ఐనా ఆమెని ఏరికోరి చార్మి ఎందుకు సెలక్ట్ చేసింది.. అంత 'ఇస్మార్ట్ నిర్ణయం' వెనుకున్న లాజిక్ ఏంటి? తక్కువ పారితోషికమా? లేక ఆమె టాలెంట్‌ని మిగతా మేకర్స్ సరిగా యూజ్ చేయలేదు.. నేను చూపిస్తా అని పూరి నమ్మకమా? పూరి సినిమాల్లో హీరోయిన్ల విషయంలో ఇలాంటి అనుమానాలేవీ పెట్టుకోనక్కర్లేదు. ఎందుకంటే తను నిర్మాతగా మారి సినిమాలు తీస్తున్నప్పట్నుంచి తక్కువ రేటుకొచ్చే హీరోయిన్లనే ఎంచుకుంటున్నాడు పూరి. దీనికోసం చార్మితో కలిసి ఏకంగా పూరికనెక్ట్ అనే ఏజెన్సీని కూడా స్థాపించాడు. ఉన్నవాళ్లలో తక్కువ రెమ్యూనరేషన్ కు వచ్చే హీరోయిన్ ను తీసుకుంటాడు, లేదంటే డెడ్ చీప్ గా తనే ఓ కొత్తమ్మాయిని పరిచయం చేస్తాడు. ఇదే పూరియిజం. టెంపర్ తర్వాత పూరి తీసిన ఏ ఒక్క సినిమాలో స్టార్ హీరోయిన్ లేదు. భవిష్యత్ లో కూడా ఉంటుందని ఆశించక్కర్లేదు. అదంతే..!

'కంగన నా పాత్రను కూడా తగ్గించేశారు'




మిష్టి చక్రవర్తి

'మణికర్ణిక: ది క్వీన్ ఆఫ్ ఝాన్సీ' చిత్రంలో కంగనా రనౌత్ తన పాత్రను కూడా తగ్గించేశారని అంటున్నారు సినీ నటి మిష్టి చక్రవర్తి. ఈ చిత్రంలో మిష్టి కాశీబాయి పాత్రలో నటించారు. ఇప్పటికే ఈ సినిమా విషయంలో కంగనను వివాదాలు చుట్టు ముడుతున్న సంగతి తెలిసిందే. చిత్ర దర్శకుడు క్రిష్.. కంగన తన పట్ల ప్రవర్తించిన తీరును బయటపెట్టి బాధపడ్డారు. ఇప్పటికే దీని గురించి కంగన సోదరి రంగోలి, సినీ నటి పూజా భట్ తదితరులు స్పందించారు. కొందరు కంగన తరపు మాట్లాడుతుంటే.. మరికొందరు క్రిష్‌కు మద్దతు తెలుపుతున్నారు. సినిమాలో తన పాత్ర గురించి తాజాగా మిష్టి చక్రవర్తి మీడియా ద్వారా వెల్లడించారు. 'సినిమాలో కంగన నా పాత్ర తగ్గించిన విధానం చూసి చాలా బాధపడ్డాను. దర్శకుడు క్రిష్ టాలెంట్ ఉన్న వ్యక్తి. ఆయనతో కలిసి పనిచేయాలని ఎప్పుడూ అనుకునేదాన్ని. ఆ అవకాశం నాకు 'మణికర్ణిక'లో వచ్చింది. సంతోషంగా సినిమాకు ఒప్పుకొన్నా. చిత్రీకరణ పూర్తి చేశా. కానీ సినిమా చూశాక చాలా బాధపడ్డాను. క్రిష్ నా పాత్రకు ఇచ్చిన నిడివి, ప్రధాన్యత సినిమాలో కనిపించలేదు. కానీ నా పాత్రను కంగన అందంగా చూపించారు. అందుకు సంతోషిస్తున్నా. కానీ ఓ నటిగా చెప్పాలంటే మాత్రం కంగన నా పాత్రను క్యారికేచర్‌లా మార్చేశారు' 'అలాగని నేను కంగనను తప్పుపట్టడంలేదు. ఆమెకు మంచి హాస్యచతురత ఉంది. సెట్స్‌లో ఆమెతో పనిచేసినంత సేపు నాకు సమయం తెలియలేదు. ఇక్కడ విషయం ఏంటంటే.. మేం కలిసి పనిచేయాల్సింది క్రిష్ దర్శకత్వంలో. కానీ మధ్యలో కంగన వచ్చారు. ఇలా జరిగి ఉండకూడదు' అని వెల్లడించారు మిష్టి.




శ్రియాతో వెంకీ హ్యాట్రిక్ రోమాన్స్



వెంకటేష్, నాగచైతన్య హీరోలుగా నటిస్తున్న సినిమా 'వెంకీ మామ'. ఇందులో నాగచైతన్యకు జోడిగా రకుల్ ఎంపికైంది. వెంకీకి జోడీగా హిందీ నటి హ్యూమా ఖురేషితో పాటు పలువురి పేర్లు వినిపించాయి. అయితే.. ఆఖరికి శ్రియ ఓకే అయ్యింది. వెంకటేష్ - శ్రియ కాంబినేషన్‌లో రెండు చిత్రాలు వచ్చాయి. అప్పుడెప్పుడో 2005లో రాఘవేంద్రరావు దర్శకత్వంలో వచ్చిన 'సుభాష్ చంద్రబోస్' మొదటి చిత్రం. తరవాత పదేళ్లకు 'గోపాల గోపాల'లో మళ్లీ జంటగా నటించారు. ఇప్పుడు ఇది మూడో సినిమా. ఎఫ్ 2లాంటి మల్టీస్టారర్ తో అదరగొట్టిన వెంకీ ఇప్పుడు అదే జోరులో వున్నారు. చైతుతో కూడా ఓ హిట్ ఇవ్వాలని అనుకుంటున్నారు. ఈ సినిమాకి బాబీ దర్శకుడు. ఎన్టీఆర్ తో తీసిన జై లవకుశ తర్వాత బాబీ నుండి వస్తున్న సినిమా ఇది. ఈ చిత్రానికి దేవిశ్రీ ప్రసాద్ మ్యూజిక్.

పాతికేళ్ల హీరోయిన్.. 13 కోట్ల అపార్ట్ మెంట్!



నిండా పాతికేళ్లే ఉన్నా... ప్రాపర్టీస్ కొనుగోలు విషయంలో మాత్రం దూసుకుపోతోంది అలియా భట్. కొంతకాలం కిందట ఈ బాలీవుడ్ యంగ్ హీరోయిన్.. దాదాపు 9 కోట్ల రూపాయల విలువ చేసే రెండు ఆస్తులను కొనుగోలు చేసినట్టుగా వార్తలు వచ్చాయి.. తాజాగా అంతకు మించిన స్థాయిలో భారీ ప్రాపర్టీని కొన్నది ఈ భామ. ముంబైలోని జుహూ ఏరియాలో ఒక పోష్ అపార్ట్‌మెంట్‌ను కొన్నదట అలియా. దాని విలువ సుమారు 13 కోట్ల రూపాయలు అని సమాచారం. ఇలా స్థిరాస్తిపై భారీగా పెట్టుబడులు పెడుతోంది అలియా. ప్రస్తుతం కెరీర్ బాగుంది. దీంతో చిన్న వయసులోనే ఇలా కోట్ల రూపాయల ఆస్తిని సొంతంగా సంపాదించుకుంటోంది. ఇక అలియా లవ్ లైఫ్ కూడా బాగుందిప్పుడు. రణ్‌బీర్ కపూర్‌తో ఈ హీరోయిన్ చెట్టాపట్టా లేసుకుని కనిపిస్తోంది. చాలామంది అలియాకు తెలివితేటలు లేవని, జనరల్ నాలెడ్జి లేవని సోషల్ మీడియాలో సెటైర్లు కొనసాగిస్తూ ఉన్నారు. అయితే అలియా మాత్రం అలాంటి వాళ్లను వెక్కిరిస్తున్నట్టుగా దూసుకుపోతోంది!

విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక రంగాల్లో రాణించాలి : కలెక్టర్ కార్తికేయ మిశ్రా





కోస్తాఎన్‌కౌంటర్, కాకినాడ : విద్యార్థులు శాస్త్రీయ జిజ్ఞాస, అధ్యయనాలతో తమ మేథోశక్తిని పెంపొందించుకుని శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ప్రతిభావంతులుగా రాణించాలని జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా కోరారు. బుధవారం ఉదయం స్థానిక డెయిరీ ఫారం సెంటర్ ఎఎంజి ఇంగ్లీషు మీడియం హైస్కూళ్లలో విద్యాశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 30 నుండి ఫిబ్రవరి 1వ తేదీ వరకూ మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న ఇన్‌స్పైర్-2019 జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా, కాకినాడ నగర మేయర్ సుంకర పావని బెలూన్లు, శాంతికపోతాలను ఎగురవేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా మాట్లాడుతూ విద్యార్థులు బట్టీపట్టే పాత విధానాలను విడనాడి, చదివిన అంశాలను ఆకలింపు చేసుకుని వాటి ప్రాక్టికాళ అప్లికేషన్ ద్వారా నూతన ఆవిష్కరణలకు, ఆలోచనలకు నాంది పలకాలని కోరారు. విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని అలవరచి, పరిశోధన, అభివృద్ధి రంగాలలో అమూల్యమైన మానవ వనరులుగా తీర్చిదిద్దడమే ఇన్‌స్పైర్ కార్యక్రమ లక్ష్యమని ఆయన తెలిపారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులలో ప్రతి అంశం పట్ల పరిశీలనాత్మక ఉత్సుకతను, వైజ్ఞానిక విశ్లేషణలను ప్రోత్సహించాలని కోరారు. ఇన్‌స్పైర్-2019 ప్రదర్శనలో జిల్లాలోని 25 మండలకు చెందిన 213 పాఠశాలల నుండి పాల్గొన్న విద్యార్థులను, ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. ఈ ప్రదర్శనలో ఉత్తమంగా ఎంపికైన 10 ఎగ్జిబిట్‌లను ఫిబ్రవరి 3వ తేదీన విశాఖపట్నంలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్‌కు పంపుతామని, విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో తమ ప్రతిభా పాటవాలను చాటి జిల్లా ఖ్యాతిని ఇనుమడింప చేయాలని కోరారు. కాకినాడ నగర మేయర్ సుంకర పావని ప్రసంగిస్తూ విద్యార్థులలో నిబిడీకృతంగా ఉన్న సృజనాత్మక సామర్థ్యాలను వెలితీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు మంచి వేదికలుగా నిలుస్తాయన్నారు. ఇన్‌స్పైర్ కార్యక్రమంలో పాల్గొనేట్లు విద్యార్థులను ప్రోత్సహించిన ఉపాధ్యాయులను ఆమె అభినందించారు. ఎవరి విజయానికి వారే నిర్ధేశకులని స్వామి వివేకానంద చెప్పిన మాటలను విద్యార్థులు గుర్తుంచుకోవాలని, ఇష్టంతో కష్టపడి చదివి విద్యలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. అనంతరం అతిధులు వైజ్ఞానిక ప్రదర్శన స్థాళ్లను ప్రారంభించారు. అలాగే విద్యార్థులు ప్రదర్శించి ఎగ్జిబిట్‌లను తిలకించి వాటి విశేషాలను, ప్రయోజనాలను వారిని అడిగి తెలుసుకున్నారు. జాయింట్ కలెక్టర్-2 సిహెచ్.సత్తిబాబు, డిఈఓ ఎస్.అబ్రహం, ఎస్-ఎస్ఎ పిఓ యం.శేషగిరి, డిప్యూటీ డిఈఓ సుభద్ర, ఎఎంజి పాఠశాల ప్రిన్సిపాళ చందన, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దౌర్జన్యం కేసులో ఐదుగురు అరెస్టు



కోస్తా ఎన్ కౌంటర్, కాకినాడ రూరల్ : గృహోపకరణాల అమ్ముకుని జీవనం సాగిస్తున్న ఇద్దరిపై దౌర్జన్యం చేసినా ఐదుగురిని ఇంద్రపాలెం పోలీలు అరెస్ట్ చేశారు. బుధవారం కాకినాడ రూరల్ మండలం ఇంద్రపాలెం ఎస్సై విజయ్ శంకర్ ఈ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. పోలీసుల కథనం ప్రకారం అనంతపురం యాడికి మండలం ఓబులాపురం కి చెందిన శివ అను అతను ఇంటి గృహోపకరణాలు కు సంబంధించిన వ్యాపారం ఇంటింటికీ తిరిగి చేస్తుంటాడన్నారు. 28వ తేదీ సాయంత్రం శివ అతనితో పాటు అతని స్నేహితుడు రఫీ కలిసి చీడిగ గ్రామంలో గృహోపకరణాలు అమ్ముతుండగా గుడాల వారి సత్రం వద్దకు వచ్చేసరికి ఐదుగురు వ్యక్తులు ఎదురుపడి వస్తువులు బేరం అడిగారని, వారడిగిన రేటుకి మేము ఇవ్వలేమని చెప్పగా వీరిద్దరి తో గొడవ పడి అక్కడ నుండి కదలకుండా నిర్బంధించి కొన్ని వస్తువులు పాడు చేసి వారి వద్ద నుండి 840 రూపాయలు నగదును తీసుకొని బెదిరించారన్నారు. ఈ విషయంపై ఇంద్ర పాలెం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా బుధవారం దౌర్జన్యం చేసిన వారిని గుడాల వారి సత్రం రోడ్డు చివర కాలువ వద్ద ఎ.వీరబాబు,పవన్ కుమార్,వి.ముఖేష్, గుత్తుల అశోక్ కుమార్, మేడి క్రాంతి కుమార్లను అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేశామన్నారు. రిమాండ్ నిమిత్తం ఐదుగురిని కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఎస్.ఐ తో పాటు రైటర్ సూర్యనారాయణ, పట్నానాయక్ కానిస్టేబుల్స్ శివ, రాజా, రవీందర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి టీడీపీతోనే సాధ్యం

కోస్తా ఎన్ కౌంటర్, ఏలేశ్వరం : ఆంధ్రరాష్ట్ర అభివృద్ధి టిడిపితోనే సాధ్యమని మున్సిపల్ వైస్ చైర్మన్ పైల సత్యనారాయణ పేర్కొన్నారు. పట్టణంలోని రెండో వార్డులో బుధవారం ఎస్ సీ ఎస్ పి నిధులు రూ.6.5లక్షల వ్యయంతో సిసిరోడ్డు, కల్వర్టు నిర్మాణానికి మున్సిపల్ చైర్పర్సన్ కొప్పాడ పార్వతి, వైస్ చైర్మన్ పైల సత్యనారాయణ కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్రం తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి చెందుతుందని, చంద్రబాబు పాలనలో బడుగు బలహీన వర్గాలకు వృద్దులకు, వితంతువులుకు, వికలాంగులకు పెన్షన్లు, ఎన్టీఆర్ గృహాలు, ఎన్టీఆర్ భరోసా వివిధ పథకాల ప్రవేశపెట్టి పేద ప్రజలకు అండగా నిలిచారన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా



యువత ఉపాధ్యక్షులు పైల సుభాష్ చంద్ర బోస్, పట్టణ టీడీపీ అధ్యక్షులు పాండ్రంకి సత్యనారాయణ, కౌన్సిలర్ లు సుంకర రాంబాబు, శిడగం కన్నారావు, గొడుగు నాగేంద్ర, జువ్విన వీర్రాజు, సతివాడ రాజు, కొప్పాడ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ మానవ హక్కులు, నేర వ్యతిరేక సంస్థ తూర్పు అధ్యక్షుడిగా అల్లక నవీన్ కుమార్

- వైస్ ప్రెసిడెంట్‌గా బండారు శరత్ చక్రవర్తి





కోస్తా ఎన్‌కౌంటర్, రాజమహేంద్రవరం సిటీ : అంతర్జాతీయ మానవ హక్కులు, నేర వ్యతిరేక సంస్థ (ఐఎఫ్ఆర్ఎసిఓ) తూర్పుగోదావరి జిల్లా ప్రెసిడెంట్‌గా రాజమహేంద్రవరానికి చెందిన అల్లక నవీన్ కుమార్ నియమితులయ్యారు. అలాగే వైస్ ప్రెసిడెంట్ గా బండారు శరత్ చక్రవర్తి ని నియమించారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు బి.త్రినాథ్ రెడ్డి ఆదేశాలు జారీ చేసినట్లు అల్లక నవీన్ కుమార్, బండారు శరత్ చక్రవర్తి ఒక ప్రకటనలో తెలిపారు. తమ సంస్థ ముఖ్య లక్ష్యం కేంద్ర, రాష్ట్ర, న్యాయవ్యవస్థల సహకారంతో నేరాలను కనుగుని వాటికి వ్యతిరేకంగా పోరాడడమని వెల్లడించారు. అంతే కాకుండా మన దేశ వ్యతిరేక కార్యక్రమాలు అయిన స్మగ్లింగ్, నకిలీ కరెన్సీ, బాండెడ్ లేబర్, చైల్డ్ లేబర్ తదితర వాటికి వ్యతిరేకంగా పోరాడడం అని తెలిపారు. మానవ హక్కులు పరిరక్షణ, విద్య హక్కులు, పిల్లల హక్కులు, కార్మిక హక్కులు, మహిళల హక్కులు, ప్రాథమిక హక్కులు, ఇలా మరి కొన్ని విభాగాల హక్కుల కాపాడడానికి తమవంతు కృషి చేస్తామని అల్లక నవీన్ కుమార్,బండారు శరత్ చక్రవర్తి పేర్కొన్నారు.

Printed, Published and Owned by **Jillella Kaladhara Babu,** Published at D.No. 4-15 Subbaraopeta, Rajahmundry, PIN CODE :533103, East Godavari District, Andhra Pradesh and Printed at Neo Press D.No.6-84, Saibaba Puntha Road, Hukumpet, Rajahmundry, PIN CODE :533103, East Godavari District. Andhra Pradesh. Editor : **Jillella Kaladhara Babu**, RNI No. 74435/2016. Ph. 8919754345. Email : costaencounter@gmail.com. AP POSTAL H/RMY/101/2018-20